క్లుప్తంగా

పార్టీ అభివృద్ధికి కృషి



ములుగు: బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆ పార్టీ ములుగు మాజీ ఇన్‌చార్జ్ భూక్య జంపన్న అన్నారు. గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబును ఏటూరు నాగారం, తాడ్వాయి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు లక్ష్మణ్‌బాబును శాలువా కప్పి సన్మానించారు. నాయకులు వీరబోయిన రాజేందర్, గుండారపు రాజు, రాజబాబు, ఎంపల్లి రాజు తదితరులు ఉన్నారు.

'బీజేపీ అభ్యర్థికి మద్దతు'



మల్లేశ్‌కు నియామక పత్రం ఇస్తున్న శ్యాంబాబు

మంగపేట: మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు తెలిపి ఓట్లు వేసి గెలిపించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు తెలిపారు. మండల కేంద్రంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వల్లెపోగు రాము అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్పీ) మండల అధక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల ప్రసాద్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జెల ప్రశాంత్, జిల్లా నాయకులు వావిలాల సాంబశివరావు, ఎంపెల్లి శంకర్, శ్రీను, అరవింద్, రవి, సురేష్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

మహదేవపూర్: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను గురువారం రాష్ట్ర ఫ్లైయింగ్ స్కాడ్ బృందం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించాలన్నారు. రాష్ట్ర రాజీవ్ విద్య మిషన్ జాయింట్ డైరెక్టర్, జిల్లా ఫ్లైయింగ్ స్కాడ్ చీఫ్ రాజీవ్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు ఉన్నారు.

రేగొండ: మండలంలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. రేగొండలో 220 మంది, రంగయ్యపల్లిలో 116 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలంలోని పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్, డీఈఓ రామ్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు.

23 నుంచి బ్రహ్మోత్సవాలు

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 25 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 23న ఉదయం ప్రాబోధికం, అంకురార్పణం, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం, సాయంత్రం విష్ణు సహస్ర నామ పరాయణం, ఎదురుకోళ్ల మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే 24న ఉదయం సేవకాలం, మంగళాశాసనం, సాయంత్రం నిత్యహోమం, శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం, 25న ఉదయం హోమం, చక్రస్నానం, మహాపూర్ణాహుతి, సాయంత్రం పుష్ప యిగం, గరుడసేవలు, రథోత్సవం, ఏకాంత సేవలు చేయనున్నట్లు తెలిపారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని చీకుపల్లి వద్ద జాతీయ రహదారిపై గురువారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు బ్యాగులను సోదాలు చేశారు.

జీవామృతంతో మొక్కల సంరక్షణ

నల్లబెల్లి : జీవామృతంతో నర్సరీల్లోని మొక్కలను సంరక్షించొచ్చని ఎంపీఓ కూచన ప్రకాశ్ తెలిపారు. మండలంలోని నందిగామ, రేలకుంట, రంగాపురం, ముచ్చింపుల, ముచ్చింపుల తండా, అర్షనపల్లి, రాంతీర్థం, కన్నారావుపేట, బుచ్చిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లోని నర్సరీలను గురువారం ఆయన సందర్శించారు. నర్సరీల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వివరించారు. జూన్‌లో ప్రభుత్వం నిర్వహించనున్న హరితహారం కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని చెప్పారు. నర్సరీల్లో జీవామృతం తయారు చేసి అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అడవిని రక్షించుకోవడం బాధ్యత



వాజేడు: బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధికారులు



ఏటూరునాగారం: ర్యాలీని ప్రారంభిస్తున్న అటవీశాఖ అధికారి నరేందర్

వాజేడు: అడవిని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రేంజర్ చంద్రమౌళి అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా వాజేడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రేంజర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో మానవాళి మనుగడకు అడవుల సంరక్షణ అత్యంత అవసరం అనే అంశంతో గురువారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. అడవుల వలన కలిగే లాభాలతో పాటు మానవాళికి అందుతున్న ఆక్సిజన్ అడవులన నుంచే వస్తున్నట్లు తెలిపారు. అడవుల విస్తీర్ణం పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, నారాయణ, వాసు, వసంత్, ప్రసాదరావు మనీష, కవిత, హేమలత, చక్రవర్తి, ఆనంద్, శ్రీకాంత్, రాజ్యలక్ష్మి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ఏటూనాగారం సౌత్ రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించగా అటవీశాఖ అధికారి నరేందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏటూరునాగారం డివిజన్ కాంప్లెక్స్ నుంచి ప్రారంభమై బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ప్రహ్లాద్, ఎఫ్ఎస్ఓ రవీందర్, రవి, ప్రభాకర్ సిబ్బంది దయానంద్, సాగర్, రవికాంత్, శ్రీను, సుమలత, అనూష, జ్యోతి, రాణి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. మండల పరిధిలోని పర్శికగూడెంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి భవ్యశ్రీ గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను అందజేశారు. గ్రామంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం నూగూరు గ్రామంలోని మహిళ క్లీనిక్ నిర్వహించి 30 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. 20 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మండపారాధన పూజలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా గురువారం గణపతి పూజ, మండపారాధన పూజలను శంకు చక్ర అభిషేకాలను వేద పండితులు మురళీమోహన్ అగ్రిగోచారి, మణికంఠ శర్మ, నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై హోమ కార్యక్రమాలు, పూజలు చేశారు.

సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: కేటీకే ఓసీ–3కి నూతనంగా బదిలీపై వచ్చిన ప్రాజెక్టు ఆఫీసర్ భిక్షమయ్యను పిట్ సెక్రెటరీ హరికృష్ణ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా గనికి సంబంధించిన సమస్యలను ప్రాజెక్టు ఆఫీసర్‌తో చర్చించామని సానుకూలంగా స్పందించారని హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సదయ్య, శ్రీనివాస్, రాము, చేరాలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాస్కుల పంపిణీ



మాస్కులు పంపిణీ చేస్తున్న రామకృష్ణ

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న 167 మంది విద్యార్థులకు సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ గురువారం మాస్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు వచ్చినందున, విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా మాస్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు ప్రజలు కూడా సామాజిక దూరం పాటించాలని మాస్క్ వెంట ఉంచుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల్లో భాగంగా కలుషిత నీటిని తాగవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ గురువారం ఆదివాసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరభద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారని అన్నారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఏజెన్సీలో బహుళ అంతస్తుల నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతోందని వారిపై చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం రామచందర్, చింత సోమరాజు, తాటి లక్ష్మణ్, పూనెం మునేశ్వర్‌రావు, రాజేష్, మధు, నేత్రనంద కుమార్ ఉన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

కాటారం: మండలంలోని ఒడిపిలవంచ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శ్రీ భూనీల సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ వేడుక కన్నుల విందుగా సాగింది. ఉదయం ఉత్సవమూర్తుల విగ్రహాలకు అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పురోహితులు నాగరాజుశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణం చేశారు. గ్రామంతో పాటు మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణ వేడుకను వీక్షించి భక్తిపారవశంతో పులకరించిపోయారు. అనంతరం మూల సువర్ణ అమరేందర్‌రెడ్డి, పలువురి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు కర్రు నాగయ్య, కర్రు నారాయణ, నరివెద్ది సత్యనారాయణ, రాంనారాయణ, మూల రాజేశ్‌రెడ్డి, రమేశ్, రాకేశ్, సతీశ్, సుబ్బారావు, ప్రభాకర్, మహేశ్, బక్కిరెడ్డి, నరోత్తంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, కోడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతాప్రమాణాలపై అవగాహన



మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్ గాంధారి ప్రభాకర్

కాటారం: బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్(బీఐఎస్) హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రిసోర్స్‌పర్సన్ గాంధారి ప్రభాకర్ సమక్షంలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. 50 మంది విద్యార్థులతో క్లబ్ ఏర్పాటు చేసి పలు ఉత్పత్తులకు సంబంధించిన నాణ్యతా అంశాలపై వివరించారు. ప్యాకేజిడ్ డ్రికింగ్ వాటర్ అనే అశంపై వ్యాసరూప పరీక్షించారు. క్లబ్ సభ్యుల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్ తెలిపారు. ఆర్.పూజిత, శరణ్య ప్రథమ స్థానంలో నిలవగా రూ.వెయ్యి ప్రోత్సాహకం, లోహిత, సంజన ద్వితీయ స్థానంలో నిలవగా రూ.750, శివకేశవ్, చరణ్ రూ.500, అంజలి, వర్షలకు రూ.250ల చొప్పున బిఐఎస్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ హెడ్ బి.రామ్‌మోహన్‌రెడ్డి, లెక్చరర్లు సరళకుమారి, కరుణశ్రీ, పూర్ణసాయికిరణ్, వాణీ, రజిత తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు మరమ్మతు చేపట్టాలి



మంత్రి శ్రీధర్‌బాబుతో రైతులు

మల్హర్: మండలంలోని రుద్రారం చెరువుకు మరమ్మతు చేపట్టాలని ఆయకట్టు రైతులు రామినేని బద్రర్స్ హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. మరమ్మతు పనులు ఆలస్యంగా జరిగితే కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని, సకాలంలో చేపడితే వర్షాకాలం చెరువు కింది రైతులకు పంటలు బాగా పండుతాయని మంత్రికి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించి, వచ్చే నెలలో పనులు ప్రారంభమయ్యేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామెనేని వెంకటేశ్వర్‌రావు, రాజరావు, ప్రభాకర్‌రావు, భయంకరరావు, విజయరామరావు తదితరులు ఉన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎదిరకాలనీ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో ఎమైన సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసకాకుండా సన్మార్గంలో ఉండాలని సూచించారు. సైబర్ నేరాగాళ్ల బారిన పడకుండా ఆన్‌లైన్ మోసలపై అవగాహన కల్పించారు. గ్రామంలోకి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినట్‌లైతే వారి సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

అందుబాటులోకి ఆధార్ సేవలు



దరఖాస్తు అందిస్తున్న తహసీల్దార్ సలీమ్

కన్నాయిగూడెం: మండలంలోని కొన్ని నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అనివార్య కారణాలతో గత సంవత్సరంలో ఆధార్ సేవలు నిలిచిపోయాయి. దీంతో ఆధార్ సేవలు లేక ప్రజలు ఇతర మండలాలకు వెళ్లి నానా అవస్తలు పడ్డారు. కాగా, ఉన్నతాధికారుల చొరవతో మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సేవలను గురువారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక నుంచి మండలంలో ఆధార్ సేవలు ఉంటాయని ప్రతి ఒక్కరు సేవలను వినియోగించుకోవాలని తహసీల్దార్ సలీమ్ తెలిపారు.

'దొమ్మాటి'కి ఎంపీ టికెట్ కేటాయించాలి

చిట్యాల: వరంగల్ పార్లమెంట్ ఎస్సీ రిజర్వుడు స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి దొమ్మాటి సాంబయ్యకే ఎంపీ టికెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మండల కో ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రాజ్‌మహమ్మద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాంబయ్య 2004 నుంచి ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. సాంబయ్య గెలుపు ఓటములతో సంబంధం లేకుండా కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



గోవిందరావుపేట: పౌష్టికాహారం గురించి వివరిస్తున్న అధికారులు, సిబ్బంది



మహాముత్తారం: అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మమత

గోవిందరావుపేట: చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అంగన్‌వాడీ సూపవర్ వైజర్లు కళావతి, అనంత లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో డాక్టర్ సునీత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి తహసీల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీఓ జవహార్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డినేటర్ శ్రావణి, డీహెచ్‌ఈడబ్ల్యూ ఎస్ఎఫ్ఎల్ శిరీష పాల్గొన్నారు.

మహాముత్తారం: గర్భిణులు పోషక విలువలు గల చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అన్నారు. గురువారం మండలంలోని సింగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్‌పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలింతలకు 1098 సఖీ కేంద్రాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ డీపీఏ స్వప్న, అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవి, ఏఎన్ఎం సూర్యకళ, గర్భిణులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

కాళేశ్వరం: పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి అన్నారు. గురువారం మహదేవపూర్ మండలం పలుగుల సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాణి మాట్లాడుతూ.. 3 నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. పిల్లలు, కిశోర బాలికలు, గర్భిణులలో రక్తహీనత తగ్గించేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మచ్చ శైలజ, ఒద్ది ఉమామహేశ్వరి, కొడిసె తిరుపతమ్మ, హెచ్‌ఎం.సుశీల, నిర్మల పాల్గొన్నారు.



కాళేశ్వరం: ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

రేగొండ (కొత్తపల్లిగోరి): పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం నిజాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలతో పాటు, పోషకాహార పదార్థాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్య రక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిశువుకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, ప్రియాంక, ఆశాలు కవిత, భాగ్యలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

మంగపేట: మండలంలోని తిమ్మంపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, పురగిరి పెరికసంఘం నాయకుడు దంతెనపెల్లి నరేందర్ తండ్రి బుచ్చయ్య గురువారం మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు తాటి కృష్ణ, చిలకమర్రి లక్ష్మయ్య, నాయకులు యగ్గడి అరున్, ముత్తెబోయిన నర్సింహారావు, ఎర్రంసింగ్ ఎంగయ్య, దంతెనపల్లి సత్యం, చిలకమర్రి రవికుమార్, ముత్తయ్య, పూజారి సతీష్ ఉన్నారు.